క్లుప్తంగా

తల్లిదండ్రులకు పిల్లల అప్పగింత



బాలుడితో టూటౌన్ కానిస్టేబుల్

ఏలూరు (టూటౌన్): ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇద్దరు బాలురను ఏలూరు టూటౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక చోడిదిబ్బ ప్రాంతానికి చెందిన ఎనిమిది, పదేళ్ల వయసు ఉన్న బాలలు ఈ నెల 27న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు తల్లిదండ్రులు శనివారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రెండు టీములను ఏర్పాటు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై శుభశేఖర్, సిబ్బంది పిల్లలను కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులకు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

ఇళ్ల స్థల పట్టాల పంపిణీ



లబ్ధిదారుకు స్థల పట్టా అందిస్తున్న కార్పొరేటర్ రాము

ఏలూరు రూరల్ : దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని 15 డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము అన్నారు. శనివారం మరడాని రంగారావుకాలనీలో ఆయన పలువురు పేదలకు ఇళ్ల స్థల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆళ్లనాని పక్కా ప్రణాళికతో జగనన్నకాలనీ పేదలు అందరికీ స్థలాలు అందేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. భవిష్యత్తు అవసరాల కోసం సైతం ఇళ్ల స్థలాలు కేటాయించడంతో సంతోషాన్ని ఇస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

30న కలెక్టరేట్ వద్ద ఆందోళన

ఏలూరు (టూటౌన్) : స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వద్ద అభయ గోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఆందోళన నిర్వహించనున్నట్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డేగా ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణం బాధితులకు అసలు, వడ్డీతో కలిపి పూర్తి డిపాజిట్లు చెల్లించాలని కోరారు. ర్యాలీ, ఆందోళనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో సంక్షేమ, సామాజిక విప్లవం

- సామాజిక సాధికారత వైఎస్సార్ సీపీ లక్ష్యం
- నాలుగేళ్లలో ఏలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు
- 27 పథకాలు 1,89,110 మందికి లబ్ధి



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని (ఫైల్)

ఏలూరు (టూటౌన్): సామాజిక సాధికారతే లక్ష్యంగా అనేక బృహత్తర సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో గుణాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టి, వారి అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తోంది. వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు, వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా, కాపు నేస్తం, అమ్మఒడి, ఈబీసీ నేస్తం, పంటల బీమా, రైతు భరోసా వంటి 27 పథకాలను నేరుగా అందిస్తూ బడుగుల అభివృద్ధికి బంగారు బాటలు వేస్తోంది. నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ఒక్క ఏలూరు నియోజకవర్గంలోని 79 సచివాలయాల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర వర్గాలకు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా రూ.958,72,38,563 పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) ద్వారా రూ.729,03,92,844 కలిపి మొత్తం రూ.1,687,76,31,407 ప్రయోజనం చేకూరింది. మొత్తం లబ్ధిదారులు 1,89,110 మంది ఉన్నారు. అంటే నియోజకవర్గంలోని ఓటర్లలో దాదాపు 90 శాతానికి పైగా ప్రజలకు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందారు. దీనికి అదనంగా నియోజకవర్గంలోని 29,592 మందికి ఇళ్ల స్థలాలను ప్రభుత్వం అందించింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని సామాజిక తరగతుల ప్రజల్లో ఆనందాలు, సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు నీరాజనాలు పలుకుతున్నారు.

ఏలూరు నియోజకవర్గంలో చేకూరిన లబ్ధి	
ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా	రూ.958.72 కోట్లు
పరోక్ష నగదు బదిలీ (నాన్ డీబీటీ) ద్వారా	రూ.729.04 కోట్లు
మొత్తం లబ్ధి	రూ.1,687.76 కోట్లు

దళితుల జీవితాల్లో వెలుగులు



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాల కారణంగా దళితుల జీవితాల్లో వెలుగులు వెల్లివిరుస్తున్నాయి. ఠంఛన్‌గా.. పింఛన్ ఇవ్వడంతో పాటు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత వంటి అనేక పథకాలతో ప్రతిఇంటిలోనూ రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు లబ్ధి చేకూరింది. ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత వర్గాల ప్రజల పట్ల చూపుతోన్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం.

– బండ్లమూడి సునీల్, జిల్లా ఎస్సీ యువజన నాయకుడు, ఏలూరు

విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



బడుగు, బలహీన వర్గాల ప్రజలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకున్న గత పాలకులకు భిన్నంగా నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సమాజంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రత్యక్ష నగదు బదిలీ వల్ల బలహీన వర్గాల్లో కొనుగోలు శక్తి పెరిగింది. చిన్న చిన్న అవసరాలకు వేరే వారి వద్ద చేతులు చాపే పద్ధతి పోయింది. వెనుకబడిన వర్గాల్లో ఇంతమార్పునకు కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండదండలు అందించాలి.

– ఎస్‌కె సత్తార్, జిల్లా దూదేకుల సంఘం నాయకులు, ఏలూరు

రాష్ట్రంలో సంక్షేమ శకం



సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమ శకం నడుస్తోంది. పేద, బడుగు, బలహీన వర్గాల జీవన స్థితి గతులు మార్చి వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సామాజిక సాధికారత సాధించే లక్ష్యంతో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. గత పాలకులు దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తే.. నేడు మన ప్రభుత్వం వారికి అన్ని రంగాల్లోనూ పెద్దపీట వేసి సంక్షేమ పథకాలతో పాటు అధికారంలో కూడా భాగస్వామ్యం కల్పించింది. క్షేత్ర స్థాయిలో అభివృద్ధి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

– ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే, ఏలూరు

రాష్ట్రంలో సంక్షేమ పాలన



రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నడూ లేనివిధంగా సామాజిక సాధికారత లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం పరిడవిల్లుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదలకు ఇతోధికంగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తూ వస్తోంది. సీఎం వైఎస్ జగన్ పాలన అంతా సంక్షేమ పాలనగా సాగుతోంది. పార్టీలు, కులాలు, మతాలు అనేవి చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

– లక్కోజు రాజగోపాలాచారి, నగర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్, ఏలూరు

జూదరుల అరెస్ట్



జూదరులను అదుపులోకి తీసుకున్న ఎస్ఈబీ పోలీసులు

ఏలూరు (టూటౌన్): జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, డీఎస్పీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి శనివారం పెదవేగి మండలం జానంపేటలో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.10,340 నగదు, మూడు సెల్ ఫోన్‌లు, రెండు మోటారు సైకిళ్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని పెదవేగి ఎస్సైకి అప్పగించారు. దాడుల్లో ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆర్టీసీ గ్యారేజ్ వద్ద నిరసన

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై కొందరు దాడిచేసిన ఘటనకు నిరసనగా ఆర్టీసీ బహుజన ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏలూరు డిపో శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తామని ఆ సంఘ ఏలూరు డిపో కార్యదర్శి పి.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, వారి వాహనాలను సీజ్ చేయాలని, వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలులోనే ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్ని సంఘాలూ పాల్గొనాలని కోరారు.

సీఎం జగన్‌కే కొల్లేరు ప్రజల మద్దతు



గుడివాకలంకలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్న నాయకులు

ఏలూరు రూరల్ : కొల్లేరు గ్రామాల ప్రజల సంపూర్ణ మద్దతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే అందిస్తామని కొల్లేరు నాయకుడు జయమంగళ రామారావు అన్నారు. ఈ నెల 30న దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం కొల్లేరు గ్రామాల్లో పర్యటించారు. గుడివాకలంక గ్రామ కూడలి వద్ద నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముంగర సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొల్లేరు ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చాయన్నారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కొల్లేరు ప్రజలు మరోసారి ఏకతాటిపై నిలిచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని తిరిగి గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకుడు పీవీ రావు మాట్లాడుతూ పార్టీని సమష్టిగా గెలిపించుకోవాలన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల కొండలరావు కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ పరివేక్షణలో నిర్వహించిన ఈ సమావేశంలో జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, గుత్తా వెంకటేశ్వరరావు, గుడివాకలంక ఉపసర్పంచ్ రుక్మనందరావు, బలే బలరామయ్య, బోడిగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమి రుణం తీర్చుకుందాం

డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు



అమృత కలశ యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు

ఏలూరు(మెట్రో): దేశాభివృద్ధికి కృషి చేసి మాతృభూమి రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ వనరుల కేంద్రం నుంచి ప్రారంభమైన అమృత కలశ యాత్ర రథాన్ని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా నుంచి 29 మంది వలంటీర్లతో ఢిల్లీ పయనమైనట్టు చెప్పారు. జిల్లాలో 547 గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన మట్టితో మండల వారీగా ఏర్పాటు చేసిన కలశాలతో విజయవాడ నుంచి ప్రత్యేక ట్రైనులో వలంటీర్లు ఈ నెల 29న ఢిల్లీ చేరుకొనున్నారని తెలిపారు. ఢిల్లీలో ఈ నెల 30, 31న ఆంధ్రప్రదేశ్ నుంచి వలంటీర్స్ మట్టి కలశలతో పాల్గొనున్నారని చెప్పారు. జిల్లా నుంచి భాషా సాంస్కృతిక, యువజన, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో అమృత కలశ యాత్ర చేపట్టినట్టు వివరించారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా జిల్లా యువజన అధికారి దూలం కిషోర్, సెట్విల్ సీఈఓ ఎండీ మెహ్రాజ్ వ్యవహరించగా అమృత కలశ యాత్రలో డీపీఆర్‌సీ, సెట్‌వెల్, యువజన కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	03
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	01
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	03
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	30

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	01
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	00
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	00
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	00
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	03
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	31
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	98512	46
ఏలూరు బీహెచ్‌ఈఎల్	22.30	98506	37
ఏలూరు -తిరుపతి	16.00	4830	36

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	28	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	18	చిక్కుడు కాయలు	96
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	08-10
బెండకాయలు	20	కంద	50
పచ్చిమిర్చి	48	బీట్‌రూట్	44
కాకర కాయలు	24-28	కీరా దోస	40
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	124
క్యాబేజీ	24	అల్లం	130
క్యారెట్	54	కొత్తిమీర (కట్ట)	28
దొండకాయలు	18	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	58	తోటకూర	10
గోరుచిక్కుడు	28	గోంగూర	07
దోసకాయలు	20	పుదీనా	05
ఆనబకాయ (1)	15- 20	క్యాప్సికమ్	76
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30
		నిమ్మకాయలు (డజను)	--

రక్తదానంతో ప్రాణాలు నిలపండి



రక్తదానం చేసిన ఎస్సైకి డ్రింక్ అందిస్తున్న ఏఎస్పీ భాస్కరరావు

ఏలూరు (టూటౌన్) : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజేవీ భాస్కరరావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అమీనాపేట పోలీసు కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటుచేసిన రక్తదాన, వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజాసేవలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అధికారులు, సిబ్బందిని గుర్తు చేసుకుంటూ ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆపదలో ఉన్న మహిళలు, రోడ్డ ప్రమాదాలకు గురైన వారికి, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఇంజినీరింగ్ కాలేజీ, ఆదిత్య కాలేజీల విద్యార్థులు, ఏలూరు ఆటో యూనియన్ సభ్యులు సుమారు 250 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ట్రాఫిక్ సీఐ వరప్రసాద్, వన్‌టౌన్ ఎస్సై లక్ష్మణ్ బాబు, రూరల్ ఎస్సై రాజారెడ్డి, రక్తదాతలకు ఏఎస్పీ డ్రింక్స్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆశ్రం ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో వైద్యులు పరీక్షలు చేశారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ శేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ జి.శ్రావణ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు ఆర్ఎస్‌వీకే వరప్రసాద్, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పి.పావని, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కేవీ రమణ, ఆశ్రం వైద్యులు శశిరేఖ, శ్యామ్ కుమార్, టి.మౌనిష, పి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యం పదిలం



ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పెదవేగి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యం పదిలమని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. శనివారం పెదవేగి మండలంలోని రాయన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పర్వతనేని రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి, విజయరాయి సొసైటీ చైర్‌పర్సన్ పాలడుగు పెదబాబు, ఉపసర్పంచ్ పులపాక గాంధీ, ఎంఈఓ-2 అరుణ్ కుమార్, స్థానిక నాయకులు, చళ్లగొళ్ళ వెంకటేశ్వరరావు, పర్వతనేని నారాణేశ్వర్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని పలువురు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం రావులపర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో 425 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. 100 మందికి కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. డాక్టర్ సంతోష్ (జనరల్ సర్జరీ), శివశంకర్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ మానస, డాక్టర్ వర్మ వైద్య సేవలందించారు.

శ్రీరామవరం- సీతంపేట రహదారి అభివృద్ధి



రూ.1.47 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన శ్రీరామవరం- సీతంపేట రహదారి

దెందులూరు: దశాబ్దాల కాలంగా వేలాది మంది రైతులు, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న శ్రీరామవరం- సీతంపేట నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి 8 గ్రామాల రైతులు, ప్రజలు, రైతువారీ, సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.1.47 కోట్ల నిధులను మంజూరు చేయించారు. జాతీయ రహదారి సీతంపేట నుంచి శ్రీరామవరం క్రాస్ రోడ్డు వరకు నాలుగు కిలో మీటర్ల తారు రోడ్డును పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయించారు. 8 గ్రామాల్లో రైతులు, ప్రజలు వాహనదారులు దశాబ్దాలుగా పడుతున్న కష్టాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో తొలగిపోయాయని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆయా గ్రామాల ప్రజల తరపున ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సీతంపేట ప్రజాప్రతినిధులు నూతనంగా నిర్మించిన రోడ్డును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సీతంపేట సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత కనకరాజు, పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణిసుధీర్, చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, మేధినరావుపాలెం సర్పంచ్ మనుబోలు దుర్గాకుమారి రాజు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకటసుబ్బారావు, సానిగూడెం సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు), నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పెదవేగి ఇన్‌చార్జి సీఐగా బాలసురేష్

దెందులూరు: పెదవేగి సీఐగా నూజివీడు సీఐ బాల సురేష్‌ను, దెందులూరు ఎస్సైగా పెదపాడు ఎస్సై చల్లా కృష్ణను ఇన్‌చార్జులుగా నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారని నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పెదవేగి సీఐ, దెందులూరు ఎస్సైలను వీఆర్‌లకు పంపిన విషయం విదితమే. వారి స్థానాల్లో ఇన్‌చార్జి సీఐ, ఎస్సైలను నియమించారు.

గోగుంటలో న్యాయ విజ్ఞాన సదస్సు

పెదపాడు: న్యాయ సేవాధికార సంస్థ అర్హులందరికీ ఉచిత న్యాయం అందిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేకేవీ బులికృష్ణ తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీ పురుషోత్తం ఆధ్వర్యంలో బులికృష్ణ శనివారం పెదపాడు మండలం గోగుంట గ్రామంలో వివాద రహిత గ్రామం అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గోగుంటను వివాద రహిత గ్రామంగా చేసేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామంలో ఏ విధమైన వివాదాలున్నా తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.విజయకుమార్ రాజు, ఎంఈఓ ఎస్ నర్సింహమూర్తి, ఎస్సై చల్లా కృష్ణ, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయకుమార్, ప్యానల్ లాయర్లు, కె.కృష్ణారావు, పి.వెంకటేశ్వరరావు, జీవీ భాస్కర్, ఎస్ రాయుడు, టి.సుబ్బారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

